# జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువతకు పోటీ పరీక్షల ఉచిత కోచింగ్ క్యాంపు జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్ గారు

మెదక్ జిల్లా, ప్రతినిధి ప్రతినిధి బాలా గౌడ్ (శుభోదయం న్యూస్):




మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ గారు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఒక ప్రకటనలో మాట్లాడుతూ, మెదక్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుపేద మరియు గ్రామీణ యువతకు వివిధ పోటీ పరీక్షల నిమిత్తం ప్రత్యేక ఉచిత కోచింగ్ క్యాంపు ఏర్పాటు చేయబడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న అభ్యర్థులకు సరైన మార్గదర్శకత్వం, శిక్షణ మరియు మానసిక ప్రేరణ అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టబడినదని ఎస్పీ గారు పేర్కొన్నారు. ఈ కోచింగ్ క్యాంపులో అభ్యర్థులకు పోలీస్, ఆర్మీ, రైల్వే, బీఎస్ఎఫ్, సిఐఎస్ఎఫ్, ఎస్ఐ, కానిస్టేబుల్ మరియు ఇతర ప్రభుత్వ రంగ పోటీ పరీక్షలకు అవసరమైన పాఠ్యబోధన, ఫిజికల్ ట్రైనింగ్, మాక్ టెస్టులు, కౌన్సెలింగ్ మరియు ప్రేరణాత్మక సదస్సులు నిర్వహించబడతాయి. అనుభవజ్ఞులైన పోలీసు అధికారులు, ట్రైనర్లు మరియు అతిథి లెక్చరర్లు ఈ కోచింగ్‌లో భాగంగా పాల్గొంటారని తెలిపారు. జిల్లాలోని గ్రామీణ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ గారు తెలిపారు. దరఖాస్తులు రేపటి నుండి ఈ నెల 19వ తేదీ వరకు స్వీకరించబడతాయని, ఎంపికైన అభ్యర్థుల కోసం శిక్షణ కార్యక్రమం ఈ నెల 20వ తేదీ నుండి ప్రారంభమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం ఒక ఇన్స్పెక్టర్ గారి నిరంతర పర్యవేక్షణలో కొనసాగనుందని, అభ్యర్థులు క్రమశిక్షణ, కృషి మరియు పట్టుదలతో పాల్గొని తమ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఎస్పీ గారు సూచించారు. జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ యువత అభివృద్ధికి మరియు సామాజిక సేవకు అంకితభావంతో పనిచేస్తుందని తెలిపారు.పోటీ పరీక్షల ద్వారా గ్రామీణ యువత ఎదుగుదలకు, ప్రభుత్వ సేవల్లో స్థానం సంపాదించడానికి ఈ కోచింగ్ క్యాంపు కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ గారు పేర్కొన్నారు. వివరాల కోసం సంప్రదించవలసిన నంబర్లు: 87125 29742, 78939 24601

# బి సి రిజర్వేషన్లు మా హక్కు





తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్):

జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో జరిగిన బిసి ల పోరాట దీక్ష విజయవంతం అయ్యింది.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ బిసి లకు విద్యా,ఉద్యోగ,రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు పెంచడానికి పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో చేర్చాలనే ప్రధాన డిమాండ్ తో బిసి ల ధర్మ పోరాట దీక్ష చేపట్టామని,రిజర్వేషన్లు ఎవరిచ్చే భిక్ష కాదు,ఇది మా హక్కు అని అన్నారు. 103వ రాజ్యాంగ సవరణ ద్వారా 9వ షెడ్యూల్ లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు10 శాతం పెంచిన కేంద్ర ప్రభుత్వం బిసిలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ,బిసి లను కేవలం ఓటు బ్యాంక్ గానే చూస్తున్నారని,60 శాతం ఉన్న బిసి లకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కేటాయించకపోతే రాజకీయంగా భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. భారత రాజ్యాంగం ప్రకారం 15(4),16(4) ప్రకారం రిజర్వేషన్లు మా హక్కు అని అన్నారు. ఎలాంటి పోరాటాలు చేయని అగ్రవర్ణాలకి రిజర్వేషన్లు కేటాయించి 9వ షెడ్యూల్ చేర్చిన కేంద్రప్రభుత్వం ఇన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్న బిసి సమాజం పై ఎందుకంత నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఢిల్లీ కి తీసుకెళ్లి పార్లమెంట్ లో చట్టం తెచ్చేలా ఒత్తిడి తేవాలని అన్నారు.త్వరలో ప్రారంభమయ్యే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో బిసి బిల్లు పెట్టి ఆమోదించాలని లేని పక్షంలో పార్లమెంటు ముట్టడి చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సాప శివరాములు,నీల నాగరాజు,కుంబాల లక్ష్మణ్ యాదవ్,పండ్ల రాజు,వనం గంగాధర్ రమేష్ బాబు యాదగిరి లలితమంజుల రాజేందర్ స్వామి కొత్తపల్లి మల్లన్న,కన్నయ్య చంద్రశేఖర్ వెంకట్ గౌడ్ గుడుగులశ్రీను అంజద్ బాను నారాయణ కృష్ణహరి నాగభూషణం నర్సింలు రాజయ్య గంగారాం,వినోద్ నాయక్ రవి కృష్ణ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సురభి సూపర్ స్పెషాలిటీ మరియు మెడికల్ కళాశాల చైర్మన్ సురభి హరిందర్ రావు ఘనంగా జన్మదిన సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం

సిద్దిపేట జిల్లా, ప్రతినిధి, (శుభోదయం న్యూస్):





సురభి సూపర్ స్పెషాలిటీ మరియు మెడికల్ కళాశాలలో చైర్మన్ సురభి హరిందర్ రావు ఘనంగా జన్మదిన సందర్భంగా సిద్దిపేట పట్టణంలోని 20వ వార్డులో సురభి సూపర్ స్పెషాలిటీ వారు వార్డు కౌన్సిలర్ ఎం .డి రియాజుద్దీన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సురభి హాస్పిటల్ మెడికల్ సూపర్నెంట్ డాక్టర్ దినేష్ డిప్యూటీ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ శ్యామ్ రావు చీఫ్ ఇంటెన్సివిస్ట్, డాక్టర్ యోగేంధర్ మాట్లాడుతూ సురభి హాస్పిటల్ వారు ఉచితంగా అందిస్తున్నటువంటి వైద్య శిబిరం సద్దినం చేసుకోవాలని వారు కోరారు. అలాగే హాస్పిటల్లో గల వైద్య సేవలను గురించి కూడా వివరించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో వార్డు ప్రజలు 454 పైచిలుకు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో 130 మందికి రక్త పరీక్షలు, మందులు ,ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఆపరేషన్ అవసరం ఉన్న వారిని హాస్పిటల్ కి రెఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ అబ్బాస్ (న్యూరో సర్జన్), డాక్టర్ ,జలపతి నాయక్ (ఆర్ ఎం ఓ డాక్టర్ ,బ్రహ్మం (ఫిజియోథెరపీ ప్రిన్సిపాల్ ) సురభి ఫ్యాకల్టీ ,పిఆర్ఓ వేణుగోపాల్, సచిన్ మరియు 60 మంది సీనియర్ డాక్టర్లు, నర్సింగ్ స్టాఫ్ మరియు మార్కెటింగ్ బృందం మరియు సపోర్టింగ్ స్టాఫ్ హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## మండల ప్రజలు చలికాలం జాగ్రత్తలు పాటించాలి

మండల వైద్యాధికారి డాక్టర్ భార్గవి

అడ్డగూడూర్ మండలం(శుభోదయం):



రానున్న రోజుల్లో చలి తీవ్రత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో సీజనల్ ఫ్లూ, శ్వాస సంబంధిత ఇన్ఫెక్షన్లు వ్యాపించే ప్రమాదం ఉందని అడ్డగూడూర్ మండల వైద్యాధికారిని డాక్టర్ భార్గవి విలేకరుల సమావేశంలో తెలుపడం జరిగింది.తదనంతరం డాక్టర్ భార్గవి మాట్లాడుతూ... రానున్న వారం రోజుల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణ కంటే 2–3 డిగ్రీల మేర తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది.ఈ పరిస్థితుల్లో జ్వరం, దగ్గు, గొంతు నొప్పి, శరీర నొప్పులు, అలసట వంటి లక్షణాలు కనబడితే జాగ్రత్తగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ సూచించింది. సీజనల్ ఫ్లూ సాధారణంగా వారం రోజుల్లో తగ్గిపోతుందన్నా... గర్భిణులు, ఐదేళ్ల లోపు పిల్లలు, 65 ఏళ్లు పైబడినవారు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు వైద్యుడిని వెంటనే సంప్రదించాలంటూ సూచించింది.

**అప్రమత్తంగా ఉండాల్సిన లక్షణాలు:**

అధిక జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, చర్మం లేదా పెదవులు నీలి రంగులోకి మారడం, రక్తం కలిసిన కఫం రావడం, ప్రవర్తనలో మార్పులు వంటి లక్షణాలు కనిపిస్తే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో వెంటనే చికిత్స పొందాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. జాగ్రత్తలు దగ్గు, తుమ్ము సమయంలో రుమాలు లేదా టిష్యూపేపర్‌తో నోరు, ముక్కు మూసుకోవాలి. తరచుగా చేతులు సబ్బుతో కడుక్కోవాలి. జ్వరం, దగ్గు, తుమ్ము ఉన్నవారు ఇంట్లోనే విశ్రాంతి తీసుకోవాలి. ఎక్కువగా నీరు తాగి, పోషకాహారం తీసుకోవాలి. గదుల్లో తగినంత గాలి ప్రసరణ ఉండేలా చూడాలి. పబ్లిక్ ప్రదేశాల్లో ఉమ్మి వేయరాదు. డాక్టర్ సలహా లేకుండా మందులు తీసుకోకూడదని... అవసరమైన మందులను మాత్రమే వాడాలని సూచించారు.

## పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం ఎంపీడీవో శ్రీనిధి

బీర్కూర్ మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):




కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో బీర్కూర్ మండల అన్ని గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించిన మండల ఎంపీడీవో శ్రీనిధి. సమీక్ష సమావేశం లో మాట్లాడుతూ లబ్ధిదారులకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల లో లబ్ధిదారులు త్వరగా ముగ్గులు వేసి ఇండ్ల పనులు మొదలుపెట్టేలా చూసి బెస్మిట్ లెవెల్ పూర్తి చేయాలని తెలిపారు. ఇండ్లు మంజూరు అయిన అనర్హులు వివరాలు ఇచ్చి కట్టుకోవడానికి సిద్ధంగా ఉన్న వివరాలు ఇవ్వవలసిందిగా సూచించారు. ఇంటి పన్నుల పై ప్రత్యేక శ్రద్ధ చూపించి రసీదులు ఆన్లైన్ లో నమోదుచేయాలని తెలిపారు. డి.ఎస్.ఆర్ 9 గంటల లోపు నమోదు చేసి,ఇందిరమ్మ ఇళ్లలో సమస్యలు ఉంటే వెంటనే తెలియ చేయాలని సూచించి గ్రామాల్లో పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సుపరిడెంట్, ఏం.పి.ఓ గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సింగరేణి నేపథ్యంలో సాగర్ నటించిన కొత్త చిత్రం ప్రారంభం

రామగుండం మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):



సింగరేణి కార్మికుల కష్టాలు పోరాటాలు వారి నిజ జీవితాల కథను వెండితెరపైకి ఎక్కించబోతున్న ఈ చిత్రంలో ది 100 సినిమాతో హిట్ కొట్టిన ఈ ప్రాంత ముద్దుబిడ్డ సాగర్ హీరోగా నటించగా చిత్రంలో మరో కీలకపాత్రను పోషించేందుకు ఓ ప్రముఖ స్టార్ హీరో కూడా నటించబోతున్నాడు సింగరేణి కార్మికుల బండ కింది బతుకులను యధాతథంగా రూపొందించేందుకు జార్జి రెడ్డి దర్శకుడు జీవన్ రెడ్డి గారు ఒక కొత్త ఒరవడితో ప్రేక్షకులకు ఒక మంచి అనుభూతిని అందించబోతున్నారు అంతేకాకుండా అంతేకాకుండా ఈ చిత్రంలో స్థానికులకు కూడా అవకాశం కల్పించబోతున్నట్లుగా తెలిపారుఈ చిత్రంలో తెలుగు హిందీ తమిళం కన్నడ భాషలోని ప్ర తముఖ నటులు నటించబోతున్నట్లు తెలిపారు ఈ యదార్థ గాదను తెర ఎక్కించడంలో నిర్మాతగా స్థానిక ముద్దుబిడ్డ ఏం రవికుమార్ వ్యవహరించడం గమనార్హం స్థానికంగా త్వరలో షూటింగ్ ప్రారంభించబోతున్న ఈ చిత్రానికి కెమెరామెన్ గోపి వ్యవహరించారు లొకేషన్ ఎంపిక చేయడానికి వచ్చిన సందర్భంగా వారితో దామర శంకర్ ఎం శ్రీను బొమ్మక రాజేష్ దామర రాజేష్ తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొనగా ప్రముఖ పాత్రికేయుడు సీనియర్ జర్నలిస్ట్ అయిన గాంధీ తన అభినందనలు తెలిపారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో పాఠశాలలో కార్యక్రమాలు

బీర్కూర్ మండలం, రిపోర్టర్ (శుభోదయం న్యూస్):




కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో పట్టణ కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కళా పోటీ నిర్వహించారు. వ్యాసరచన,చెస్,డ్రాయింగ్ వంటి పోటీలను నివసించి అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించినట్టు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సీతాలే రమేష్ పేర్కొన్నారు. వ్యాసరచ పోటీలో మొదటి బహుమతి పూజ 10వ తరగతి,రెండవ బహుమతి అభయ్ సింగ్ 9వ తరగతి. చెస్ పోటీల్లో మొదటి బహుమతి సాయితేజ 7వ తరగతి, రెండవ బహుమతి సిద్ధార్థ్ 10వ తరగతి డ్రాయింగ్ పోటీల్లో మొదటి బహుమతిగా సోఫియాన్ 9వ తరగతి,రెండవ బహుమతి గా పవిత్ర 6వ తరగతి విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్టు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ఎం.ఈ.ఓ వెంకన్న,ఉపాధ్యాయులు క్యాకయ్య,సంజీవ్ రెడ్డి,మరియు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సీతాలే రమేష్ సభ్యులు గాలయ్య, కొట్టూరి సంతోష్,రషిద్,కిషోర్ దాస్, సాయికృష్ణ,కిరణ్, హన్మండ్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ దాడులు ఇక్కడితో ఆగాలి

అడ్డగూడూర్ మండలం (శుభోదయం):



ఇక్కడ జరిగిన ఉగ్రవాద దాడులు అమాయక ప్రజల ప్రాణాలు తీస్తుండటం చాలా బాధాకరం. భద్రతా వ్యవస్థ ఎక్కడ విఫలమైందో ప్రభుత్వం వెంటనే ఆలోచించి చర్యలు తీసుకోవాలి. దేశ రాజధానిలో వరుస దాడులు జరగడం ఆందోళనకరం. శత్రువులు మళ్లీ దాడి చేయకుండా కఠిన భద్రతా చర్యలు తీసుకుని, దాడులకు కారణమైన శక్తులను భారత్ అంతర్జాతీయ వేదికలపై బట్టబయలు చేయాలని పనికర కృష్ణ బహుజన పేర్కొన్నారు.

# సీపీఎం-గ్రామీణ ఆర్థిక సామాజిక సర్వే.పాలకులు మారిన మారని బతుకులు పాలకవర్గాలు లేక గ్రామలు అస్తవ్యస్తం

**అడ్డగుడూర్ మండలం(శుభోదయం):**



భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఎం లక్ష్మీ దేవి కాల్వ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గురువారం రోజున ఆర్థిక సామాజిక కుటుంబ సర్వే సీపీఎం జిల్లా కార్యదర్శి యం.డి జహంగీర్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి యం.డి జహంగీర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో పాలక వర్గం లేక సుమారు 10 నెలలు గడుస్తున్నా కూడా అధికార పార్టీ మాత్రం స్పెషల్ ఆఫీసర్ పాలన కొనసాగుస్తున్నది అన్ని చెప్పుకుంటూ కాలం గడుపుతున్నారు తప్ప సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు.అదే విధంగా గ్రామాల్లో దళితులు సేద్యం చేసుకుంటున్న 492 సర్వే నంబర్ లో ఉన్న భూమిని దళితులకు పక్క పట్టాలు ఇచ్చి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామంలో డ్రైనేజి సమస్య తీవ్రతరంగ ఉందని అలాగే గ్రామంలో సబ్ సెంటర్ ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. గ్రామంలో ప్రజలు అనేక సమస్యలతో ప్రజలు అతలాకుతలం అవుతున్నారని గ్రామాల్లో ప్రతి గడపకు పోయినప్పుడు ప్రజల గాధ వర్ణనాతీతంగా ఉందని అన్నారు.జిల్లా వ్యాప్తంగా సుమారుగా 50 గ్రామాల్లో ఆర్థిక,సామాజిక కుటుంబ సర్వే మొదటి విడతగా నిర్వహిస్తున్నామని వచ్చిన సమస్యలను తెలుసుకుంటూ మరల రెండవ విడత సర్వే నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడికి పిలుపునిస్తామని అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కుటుంబాలు ఆర్థిక,సామాజిక కుటుంబ సర్వేలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి,సీపీఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్, శాఖ కార్యదర్శి బండి నర్సింహాస్వామి,ఆకుల సోమల్లు,మామిడ్ల నర్సయ్య,యాదగిరి, బొమ్మగాని వీరయ్య, కన్నెబోయిన సోమయ్య,బండి యాదయ్య పనుమాటి నాగయ్య,బీనబోయిన భద్రయ్య,బండి నర్సింహాస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# బీసీల ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం





**ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్**

**తెలంగాణ స్టేట్, బ్యూరో రామారావు (శుభోదయం న్యూస్):**

పరకాల పట్టణ కేంద్రంలో బస్టాండ్ దగ్గర రాష్ట బీసీ జేఏసీ పిలువు మేరకు బీసీ ధర్మ పోరాట దీక్ష కార్యక్రమం జాతీయ బీసీ సంక్షేమ సంఘం పరకాల నియోజకవర్గ ఇంచార్జి శ్రీ ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ఈ యొక్క కార్యక్రమానికి పద్మశాలి సంఘం నాయకులు పోరండ్ల సంతోష్ అధ్యక్షత వహించారు ఈ బీసీల ధర్మ పోరాట దీక్ష శిబిరాన్ని ఎస్సీ ఎస్టీ రాష్ట్ర నాయకులు సోదా రామకృష్ణ మడికొండ శ్రీనులు పాల్గొని బీసీ కుల సంఘ0 నాయకులకు పూలమాలలు వేసి దీక్ష శిబిరాన్ని ప్రారంభించినారు ఈ యొక్క బీసీల ధర్మ పోరాట దీక్షకు మద్దతుగా పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా సోదా రామకృష్ణ కాళీ ప్రసాద్ మల్లేశం గౌడ్ మాట్లాడుతూ బీసీల 42 శాతం రిజర్వేషన్ వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పార్లమెంటులో ప్రత్యేక బిల్లు పెట్టి రాజకీయాలలో మరియు విద్య ఉద్యోగాల లో 42 శాతం రిజర్వేషన్ కల్పించి బీసీల ఎదుగుదలకు కృషి చేయాలని అన్నారు ఈ యొక్క దీక్ష శిబిరం సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగింది బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస చారి సందర్శించి బీసీ నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమి0ప చేసినారు ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘ నాయకులు మార్కా రఘుపతి గౌడ్ బండి సదానందం గౌడ్ బెజ్జంకి పూర్ణ చారి కోడెల శ్రీనివాస్ బాలాజీ స్వామి నల్లెల అనిల్ మొలుగూరి మురళి రామ్మూర్తి కోడెల సతీష్ మహేందర్ రాపర్తి కిరణ్ వివిధ కుల సంఘాల నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీబీఐటీలో 2-రోజుల డ్రోన్ మీద కార్యశాల

**హైదరాబాద్, (శుభోదయం న్యూస్):**



చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబీఐటీ)లోని అటల్ కమ్యూనిటీ ఇన్నోవేషన్ సెంటర్ (సీబీఐటీ) అటల్ ఇన్నోవేషన్ మిషన్, నీతి ఆయోగ్ మద్దతుతో, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం, సీబీఐటీ సహకారంతో నవంబర్ 13 మరియు 14, 2025 తేదీల్లో 2-రోజుల డ్రోన్ ట్రైనింగ్ అండ్ ఇన్నోవేషన్ వర్క్ షాప్ ను విజయవంతంగా ప్రారంభిచినది . "ఫ్రమ్ గ్రౌండ్ టు స్కై: ఎక్స్ప్లోర్ ది ఫ్యూచర్ విత్ డ్రోన్స్" పేరుతో ఈ కార్యక్రమం విద్యార్థులు డ్రోన్ టెక్నాలజీ మీద కార్యశాల నిర్వహిస్తున్నారు. ఏసీఐసీ-సీబీఐటీ సీఈఓ డాక్టర్ సన్నీ అగర్వాల్, సీబీఐటీ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి డాక్టర్ జి. లక్ష్మయ్య సమక్షంలో సీబీఐటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.వి. నరసింహులు వర్క్షాప్ను ప్రారంభించారు. వ్యవసాయం, లాజిస్టిక్స్, నిఘా వంటి రంగాలలో భవిష్యత్తు ఆవిష్కరణలను రూపొందించడంలో డ్రోన్ టెక్నాలజీ ప్రాముఖ్యతను ప్రముఖులు హైలైట్ చేశారు. ఈ వర్క్షాప్ను డాక్టర్ సిహెచ్వి సుష్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎంఈ డిపార్ట్మెంట్ సిబిఐటి మరియు ఎసిఐసి-సిబిఐటి నుండి మేకర్స్పేస్ కోఆర్డినేటర్ శ్రీమతి వెలుముల శ్రీ వైష్ణవి సమన్వయం చేశారు. డిఆర్డిఓలో యుఎవి అభివృద్ధిలో నిపుణుడు శ్రీ పి. శ్రీనివాస్ రెడ్డి సెషన్లను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ (కీసరా), రాక్వెల్ ఇంటర్నేషనల్ స్కూల్ (గండిపేట్), మరియు జిఎన్ఐటిఎస్, ఎస్విఐటి, ఐసిఎఫ్ఎఐ మరియు ఎంజిఐటితో సహా ఇంజనీరింగ్ కళాశాలలతో పాటు రేసో సోలార్ సొల్యూషన్స్, క్లిమోల్ట్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్, రిషి సిఎన్సి సొల్యూషన్స్ మరియు కోడింగ్ యంత్ర లెర్నింగ్ సొల్యూషన్స్ నిపుణులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డ్రోన్ ఫండమెంటల్స్, అసెంబ్లీ, ప్రోగ్రామింగ్ మరియు అప్లికేషన్లను కవర్ చేసే నాలుగు ఇంటరాక్టివ్ సెషన్లు ఉన్నాయి. పాల్గొనేవారు అవసరమైన భాగాలు, ఏరోడైనమిక్స్, విమాన భద్రత మరియు పిక్స్ హాక్ కంట్రోలర్లను ఉపయోగించి డ్రోన్లను నిర్మించడం మరియు క్రమాంకనం చేసే దశల వారీ ప్రక్రియ గురించి తెలుసుకున్నారు. సెషన్లు ఏరియల్ మ్యాపింగ్, డెలివరీ సిస్టమ్స్ మరియు అగ్రికల్చర్ స్ప్రేయింగ్ వంటి నిజ-ప్రపంచ అప్లికేషన్లను కూడా అన్వేషించాయి, తరువాత ప్రత్యక్ష డ్రోన్ ఫ్లయింగ్ ప్రదర్శన జరిగింది. సర్టిఫికేట్ పంపిణీ వేడుకతో కార్యక్రమం ముగిసింది, ఇక్కడ పాల్గొనేవారు అనుభవం మరియు అనుభవపూర్వక అభ్యాసం మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ఏసీఐసీ-సీబీఐటీ ప్రయత్నాలను ప్రశంసించారు.

# కేటి దొడ్డి మండల తహసిలార్ కి వినతిపత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్. నాయకులు

**గద్వాల్ జిల్లా, ప్రతినిధి రమేష్ (శుభోదయం న్యూస్):**

కేటి దొడ్డి మండల తహసిల్దార్ కి రాయడం ఏమనగా కేటి దొడ్డి మండల పరిధిలోని పలు గ్రామాల్లో కుల వివక్షత అంటరానితనం, అగ్రకుల దౌర్జన్యం కొనసాగుతూనే ఉన్నది అదే విదంగా కులాల మధ్య వైర్యం కొనసాగుతుంది కావున మండల అధికారులు గ్రామాల్లో పర్యటించి ప్రతీ గ్రామంలో సమావేశములు ఏర్పాటు చేసి గ్రామంలో ఉన్నటువంటి జనాలకు కులాల మధ్య వైర్యం విడాలని గ్రామంలో అందరూ కలిసి మెలిసి ఉండాలని గ్రామంలో ప్రతీ ఒక్కరికీ వివరించే బాధ్యత మండల అధికారులకు ఎంతైనా ఉన్నది కావున గ్రామంలో పర్యటించి అవగాహన కల్పించగలరని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరడమైనది అదే విదంగా ప్రతీ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం జరపాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేస్తూ కేటి దొడ్డి మండల తహసీల్దార్ కి గురువారం వినతి పత్రం సమర్పించారు..ఈ కార్యక్రమంలో కేటి దొడ్డి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గువ్వల.దిన్నె జంపయ్య మాదిగ, సీనియర్ నాయకులు ఇర్కిచేడు దిందప్ప మాదిగ, రంగస్వామి మాదిగ, మాశప్ప మాదిగ, రాజు మాదిగ,లాలు మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ రఘునందన్ రావు

**సిద్దిపేట జిల్లా, ప్రతినిధి(శుభోదయం న్యూస్):**



సిద్దిపేట పట్టణంలోని అడ్వకేట్ తుంగ కనకయ్య కుమారుడు వివాహం ఇటీవల జరిగింది సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు అడ్వకేట్ తుంగ కనకయ్య ఇంటికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ అధికారులతో డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం

**రామాయంపేట(శుభోదయం న్యూస్):**



మెదక్ జిల్లా రామాయంపేట వ్యవసాయ డివిజన్ పరిధిలో రామాయంపేట నిజాంపేట నార్సింగి చేగుంట మండలాలకు సంబంధించిన మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తీర్ణ అధికారులతో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఇన్చార్జి వ్యవసాయ సహాయ సంచాలకులు రాజ్ నారాయణ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా చేపడుతున్నటు వంటి వివిధ పథకాలు వాటి అమలు తీరుపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు.వ్యవసాయ విస్తీర్ణ అధికారులు మండల వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉంటూ రైతులకు సంబంధించిన రైతు భరోసా రైతు బీమా,ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి,పంటల నమోదు,ఫార్మర్ రిజిస్ట్రీ,రైతు నేస్తం జాతీయ ఆహార భద్రతా పథకం,వరి కొనుగోలు వంటి పథకాల అమలు తీరుపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి రామాయంపేట డివిజన్ పరిధిలోగల మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి ముందు పార్కు చేసి ఉంచిన బైక్ దొంగతనం

**రామాయంపేట(శుభోదయం న్యూస్):**

మెదక్ జిల్లా రామాయంపేట పట్టణానికి చెందిన గంగానమైన మహేష్ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు.రామాయంపేట పోలీస్ స్టేషన్ కు వచ్చి గురువారం నాడు పిటిషన్ దాఖలు చేశాడు.అతను 11:11:2025 నాడు రాత్రి 11 గంటలకు టిఎస్15 ఈహెచ్ 4745 నెంబర్ గల తన బైక్ తన ఇంటి ముందు పార్క్ చేశానని తెలిపారు.తరువాత 12:11:2025న ఉదయం 5 గంటలకు తన బైక్ తన ఇంటి ముందు కనిపించడం లేదని పేర్కొన్నారు.మరియు కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు తన బైక్ ను దొంగిలించారని తెలిపారు.ఫిర్యాదుదారుడు మహేష్ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామాయంపేట ఎస్సై బాలరాజ్ తెలియపరచారు.

## ఖో ఖో అండర్ -17 విజేతగా వట్పల్లిదే విజయం

**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి అనిల్(శుభోదయం న్యూస్):**



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 69వ క్రీడోత్సవాల్లో ఆధ్వర్యంలో జరిగిన ఖో ఖో బాలికల అండర్ -17 పోటీలో వట్టిపల్లి మండల జట్టు విజేతగా నిలిచింది సంగారెడ్డి అంబేద్కర్ మైదానంలో పటాన్చెరుతో జరిగిన ఫైనల్ వట్టిపల్లి జట్టు ఐదు తేడాతో విజయం సాధించింది, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా విజేత జట్టు బహుమతి అందుకుంది. పాఠశాల యాజమాన్యం అభినందించారు.

## రాష్ట్రస్థాయి ఫుట్బాల్ క్రీడలకు ఎన్నికైన అక్షయ రతన్ బన్ను

**రామాయంపేట(శుభోదయం న్యూస్):**



మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని యువజ్యోతి ఫుట్బాల్ అకాడమీ చెందిన అక్షయ రతన్ బన్ను నల్లగొండ లో జరుగుతున్న ఎస్జిఎఫ్ రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీలకు రెండోసారి ఎన్నికై గురువారం నాడు తరలివెళ్లాడు. అక్షయ రతన్ బన్ను వస్తాయి స్కూల్ ఫెడరేషన్ క్రీడల ఫుట్బాల్ కి ఎన్నిక కావడం పట్ల మెదక్ జిల్లా అసోసియేషన్ సెక్రెటరీ బి.నాగరాజు రామాయంపేట యువజ్యోతి ఫుట్బాల్ అకాడమీ కోఆర్డినేటర్ సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ఫుట్బాల్ క్రీడలకు అక్షయ రతన్ బన్ను ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

